క్లుప్తంగా

విధుల పట్ల అలసత్వం వహించొద్దు


మాట్లాడుతున్న కమిషనర్ సతీష్ కుమార్

మోత్కూర్ : విధుల పట్ల అలసత్వం వహించొద్దని మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్ అన్నారు. మోత్కూర్ మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాల పనులకు అంతరాయం కలుగకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు

భువనగిరిటౌన్ : అందాల పోటీలలో భాగంగా ప్రపంచ సుందరీమణులు జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో గురువారం ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కల్లూరి నాగమణి జిల్లా కమిటీ సభ్యురాలు మాయరాణి లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ఖండించాలన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లికి ప్రపంచ సుందరీమణులు వస్తున్న నేపథ్యంలో అందాల పోటీలను వ్యతిరేస్తున్న సీపీఎం, ప్రగతిశీల యువజన సంఘం నాయకులను గురువారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో సీపీఎం మండలకమిటీ సభ్యుడు మంచాల మధు, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, ప్రగతిశీల యువజన సంఘం పట్టణకార్యదర్శి పగుడాల శివ, ముత్యాలు, నర్సింహ పాల్గొన్నారు.

న్యాయవాది పొన్నం వేణుమాధవ్‌కు నివాళి

భువనగిరిటౌన్ : న్యాయవాది పొన్నం వేణు మాధవ్ మృతికి సంతాపం తెలుపుతూ జిల్లా కోర్టు పరిధిలోని బార్ అసోసియేషన్ హాల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జయరాజు, డీఎల్ఎస్ కార్యదర్శి మాధవి లత, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఉషారాణి, సీనియర్ న్యాయవాదులు గోద వెంకటేశ్వర్లు, పాశం శ్రీదర్, బబ్బురి హరినాద్, చంద్రశేఖర్ రెడ్డి, జంగారెడ్డి, ఐలయ్య, సిద్ధిరాములు , శారద, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బాహద్దూర్‌పేట నుంచి చిన్న కందుకూరు వెళ్లే దారిలో బాటను కబ్జా చేసుకున్న వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలువురు గ్రామస్తులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు జంపాల దశరథ, వస్పరి స్వామి, వట్టిపల్లి సిద్దిమల్లయ్య, మొగిలి మల్లయ్య, కుండె సంతప్, జెట్ట బాలనర్సయ్య, రాయపురం నర్సింహులు, పల్లె మహేష్, దొంతుల సురేష్, కమ్మంపల్లి రాములు, వస్పరి బాలయ్య, కుండె బీరయ్య, రాజమల్లయ్య, జెట్ట వెంకటేష్, జంపాల అంజయ్య, శ్రీనివాస్, ఎల్లయ్య, శివకుమార్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ధర్మనీల

రామన్నపేట: ఆర్టీఐ రక్షక్ మహిళా శిశు రక్షణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రామన్నపేటకు చెందిన క్లెం ధర్మనీలను నియమిస్తూ ఆర్టీఐ రక్షక్ మహిళా శిశు రక్షణ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆవనగంటి సతీష్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తానని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రాజాపేట : మండంలోని బసంతపురం గ్రామానికి చెందిన కోమటిరెడ్డి యువసేనా రాష్ట్ర అధ్యక్షుడు మెండు భాస్కర్‌రెడ్డి సతీమణి స్వప్న ఇటీవల మృతి చెందింది. మెండు భాస్కర్‌రెడ్డిని గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు పరామర్శించారు. వారి వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ఏఈఓ ప్రణీతను విధుల్లోకి తీసుకోవాలి

రాజాపేట : మండలంలోని దూది వెంకటాపురం సెక్టార్ ఏఈఓ ప్రీణీతను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ గురువారం గ్రామంలోని ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో దళారులు విక్రయించడానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయమని ఏఈఓ తిరస్కరించి విషయాన్ని మండల అధికారులకు దృష్టికి తీసుకెళ్లారని, అయినా ఉన్నతాధికారులు ఏఈఓ ప్రణీతను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దూదివెంకటాపురం రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

మోత్కూర్ : విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన ఘటన మున్సిపల్ కేంద్రంలోని బిక్కేరువాగు పక్కన ఉన్న జక్కుల వారి బావి దగ్గర జరిగింది. వివరాల ప్రకారం.. మోత్కూర్ పట్టణానికి చెందిన రైతు జక్కుల ఉంపేదర్‌కు చెందిన ఎద్దు మేత మేస్తూ ప్రమాదవశాత్తు సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందింది.

నిధులు రాక.. పనులు కదలక

- కొత్తజాల, లక్ష్మక్కపల్లిలో అసంపూర్తిగా జీపీ భవన నిర్మాణాలు
- అద్దె భవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాలు
- ఇబ్బందులు పడుతున్న అధికారులు, ప్రజలు


లక్ష్మక్కపల్లిలో అసంపూర్తిగా నిలిచిపోయిన పంచాయతీ భవన నిర్మాణం


కొత్తజాలలో ఇలా..

రాజాపేట : మండలంలోని కొత్తజాల, లక్ష్మక్కపల్లి గ్రామపంచాయతీల భవన నిర్మాణ పనులు నిధుల కొరతతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా పరిపాలన సౌలభ్యం కోసం గత ప్రభుత్వం నూతన పంచాయతీలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా మండలంలో కొండ్రెడ్డిచెరువు, మల్లగూడెం, కొత్తజాల, లక్ష్మక్కపల్లి నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటయ్యాయి. ఆయా పంచాయతీల్లో అందుబాటులో ఉన్న అద్దె భవనాలు, కమిటీ హాళ్లలో పాలన ప్రారంభించారు. దీంతో ఇబ్బందులు ఎదురవుతుండడంతో గత ప్రభుత్వం ఆయా గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు మంజూరు చేసింది.

ఒక్కో భవనానికి రూ.20లక్షలు..

నూతనంగా ఏర్పాటైన పంచాయతీల్లో భవన నిర్మాణాలకు ఒక్కో పంచాయతీకి రూ.20 లక్షల చొప్పున గత ప్రభుత్వం మంజూరు చేసింది. కొండ్రెడ్డిచెరువు గ్రామపంచాయతీకి 2020లో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ద్వారా రూ. 20 లక్షలు మంజూరయ్యాయి. భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి 2022లో భవనాన్ని ప్రారంభించారు. మల్లగూడెం, కొత్తజాల, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీల నూతన భవనాల ఏర్పాటుకు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుంచి ఒక్కొక్క భవనానికి రూ. 20 లక్షలను విడుదల చేయగా భవనాల నిర్మాణ పనులకు అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డి 16 జూలై 2023న శంకుస్థాపన చేశారు. మల్లగూడెం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు పూర్తి కాగా ఇటీవల భవనాన్ని ప్రారంభించారు. కానీ కొత్తజాల, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో చేపట్టిన నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు మాత్రం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేకపోవడంతో పాటు నిధుల కొరతతో భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. లక్ష్మక్కపల్లిలో స్లాబ్ వరకు పనులు పూర్తి కాగా కొత్తజాలలో గదుల నిర్మాణ పనుల వరకు పూర్తయ్యాయి. ఈ రెండు గ్రామాల్లో పంచాయతీల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోవడంతో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలు, గ్రామ పాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన పనులు పూర్తిచేసి పంచాయతీ భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

పనులు నిలిచిపోయాయి



“నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తే ప్రజలకు, అధికారులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. అధికారులు స్పందించి గ్రామ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని కోరుతున్నాం.

– వేముల సంపత్‌రెడ్డి, లక్ష్మక్కపల్లి

త్వరలో పనులు పూర్తి చేస్తాం

“మండలంలోని కొత్తజాల గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు గోడల పనులు పూర్తయ్యాయి. ఇంకా పనులు కొనసాగుతున్నాయి. లక్ష్మకపల్లిలో మాత్రం పనులు నిలిచిపోయాయి. కొత్త కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించి పనులు పూర్తిచేసి భవనాలను అందుబాటులోకి తీసుకొస్తాం.

– శ్రీనివాస్, పీఆర్‌ఏఈ రాజాపేట

అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదు

- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి


బొమ్మలరామారం : కొనుగోలు కేంద్రంలో ధాన్యం పరిశీలిస్తున్న శ్రీధర్ రెడ్డి, నాయకులు

బొమ్మలరామారం : కాంగ్రెస్ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు మండలంలోని హాజీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయని విమర్శించారు. అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోతున్న రేవంత్ సర్కార్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పడమటి జగన్‌మోహన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు వినోద్ నాయక్, నాయకులు చిమ్ముల రవీందర్ రెడ్డి, జగ్గర్ల ఆనంద్ గౌడ్,మహేష్ గౌడ్, గోపాల్‌రెడ్డి, పరిద మహేష్, చీర గణేష్, శశిరెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారంలో విఫలం

భూదాన్‌పోచంపల్లి: రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడి కొనుగోళ్ల తీరు, ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ధాన్యం అమ్ముకోవడానికి రైతులు అష్టకష్టాలు పడుతుంటే అందాల పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఆరాటపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్, కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు మేకల బొక్కారెడ్డి, మండల అధ్యక్షుడు సుర్కంటి భూపాల్‌రెడ్డి, బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు మేకల రవీందర్‌రెడ్డి, డబ్బీకార్ సాహేశ్, నోముల గణేశ్, బస్వలింగం, ప్రభాకర్, బస్వయ్య, వినయ్‌చారి, గుర్రాల శ్రీకాంత్, సిద్ధూ, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

భువనగిరిటౌన్ : పట్టణంలోని శ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం జిల్లా రవాణా శాఖ అధికారి ఆనంద్ శ్యామ్ ప్రసాద్, ఏఎంవీఐ శ్రీకాంత్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, ఆటో డ్రైవర్లు చింతల మల్లేష్, మత్రిపల్లి జహంగీర్, రామకష్ణ, షరీఫ్, సుధ మోహన్ రెడ్డి, కరీం, శేఖర్, సాయి, సమీర్, శ్రీశైలం, సుమన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రపంచ అందాల పోటీలను వెంటనే రద్దుచేయాలి


యాదగిరిగుట్ట : నిరసన తెలుపుతున్న మహిళా సంఘాల నాయకులు

యాదగిరిగుట్ట : అందాల పోటీలను రద్దుచేయాలని మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బండి జంగమ్మ, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీత అన్నారు. యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ దేశాలకు సంబంధించిన సుందరీమణులు వస్తున్న నేపథ్యంలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో గురువారం వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందాల పోటీలతో రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని, రాష్ట్ర ఖజానాను ఇతర దేశాల యువతులకు పోటీల పేరుతో ఖర్చు చేయడమేనన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగే విధంగా విదేశీ యువతుల కాళ్లను కడిగించిన ప్రభుత్వం వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమ్మక్క సారలమ్మ, రాణిరుద్రమ దేవి వంటి నడియాడిన గడ్డపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ మహిళా లోకాన్ని అవమాన పరిచే విధంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మను హౌజ్ అరెస్టు చేశారు. సీపీఐ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి నిరసన తెలిపేందుకు వెళ్తున్న ప్రగతి శీల మహిళా సంఘం నాయకురాలు, మహిళా సమాఖ్య, యువజన సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మహిళా అధ్యక్షురాలు మూసుకుంట్ల నర్సమ్మ, మండల కార్యదర్శి ఆరె పుష్ప, పట్టణ అధ్యక్షురాలు మద్దూరు భాగ్యమ్మ, గోద సువర్ణ, తమ్మడి మాధవి, తమ్మడి ఉమా, సుంకె సుగుణమ్మ, పద్మ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు, మామిడాల ప్రవీణ్, ఎలగందుల సిద్దులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మారెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాలు


మైసమ్మ ఆలయం వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ మారెమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం గ్రామదేవతల కల్యాణ మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉత్సవ కమిటీ చైర్మన్ ఎడ్ల నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్ రెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి మాజీఎంపీటీసీలు తాటిపాముల శేఖర్‌గౌడ్, ఎర్రోళ్ల నర్సింహ, కమిటీ సభ్యులు కర్రె రమేష్, కరెకంటి శ్రీశైలం, చంద్రప్ప, ఆవనగంటి లింగస్వామి, బలికె లక్ష్మయ్య పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్‌ను వినియోగించుకోవాలి


వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: వాటర్‌ప్లాంట్‌ను వినియోగించుకోవాలని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని రామాజీపేట మధిర గ్రామమైన అహ్మద్‌నగర్‌లో యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేరుకొండ రాజు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, ఏలూరి బాల్‌నర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ఆరె స్వామి గౌడ్, యాట పరశురాములు, దేవేందర్, శ్రీలత, సత్తయ్య, సుదర్శన్, ముత్యాలు, బాబు, నర్సింహులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర

చౌటుప్పల్ రూరల్ : కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. ఈ నెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని దండుమల్కాపురం గ్రామంలోని ట్రాక్టర్స్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ.పాషా, నాయకులు బత్తుల దాసు, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, ఉమర్, రమేష్, బాలరాజు, స్వామిగౌడ్, జావీద్, దేవయ్య, సెంకరి రమేష్ పాల్గొన్నారు.

అందెగత్తెల రాకతో బారికేడ్ల ఏర్పాట్లు


జలాల్‌పురం చెరువు కట్టకు ఇరువైపులా ఏర్పాటు చేసిన బారికేడ్లు

భూదాన్‌పోచంపల్లి : అందాలభామల రాకతో భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పురం చెరువు వద్ద అధికారులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. చెరువు మూలమలుపు వద్ద కట్టకు ఇరువైపులా బారికేడ్లు, బ్లింకింగ్ లైట్లు అమర్చారు. మూలమలుపు వద్ద వాహనాలు చెరువులోకి దూసుకెళ్లిన ఘటనల్లో పలువురు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. అందాలభామల పుణ్యమా అని కట్టకు ఇరువైపులా భారికేడ్లు ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భూ భారతితో రైతులకు మేలు

ఆత్మకూరు(ఎం): భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుందని తహసీల్దార్ లావణ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డీటీలు ఎండీ షఫీయోద్దీన్, ప్రణయ్, ఆర్ఐలు వై. మల్లిఖార్జునరావు, పాండు, ఏఎస్ఓ సంతోష్, జూనియర్ అసిస్టెంట్ ముక్కెర్ల రవి, సంజీవ, నవనీత, వనం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిరిపురం ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు తుంగ గోవర్ధన్ కుటుంబాన్ని గురువారం సీపీఎం గ్రామశాఖ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా రూ 33,500ల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మేక అశోక్‌రెడ్డి, బల్గూరి అంజయ్య, అంబటి మల్లారెడ్డి, బడుగు రమేష్, రాపోలు ప్రభాకర్, అంబటి సురేందర్‌రెడ్డి, భారత మృత్యుంజయ్, ఏళ్ల సంతోష్‌రెడ్డి, కూనూరు వెంకటేశం, దోమలపల్లి నర్సింహ, సిల్వేరు సత్యనారాయణ, గాదె కృష్ణ, సైదులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


మోత్కూరు : వేసవి శిక్షణ శిబిరంలో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులు


చౌటుప్పల్ : వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న ఉబ్బు వెంకటయ్య


ఆత్మకూరు(ఎం) : వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ మహాదేవరెడ్డి


రామన్నపేట : వేసవి శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎంఈఓ జ్యోతి

మోత్కూరు : విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, ఎం.అవిలుమల్లు, బయ్యని రాజు, కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్, శిబిరం ఇన్‌చార్జ్ కె.వెంకటరమణ, ఉపాధ్యాయులు ఇ.రాంప్రసాద్, టి.అంజయ్య, కె.శ్రీనివాస్, ఎ.వెంకటాచారి, స్వప్న, సుధీర్‌కుమార్, జి.రవీందర్‌రెడ్డి, బి.లింగయ్య, జె.రవికుమార్, ఆర్.వెంకటాచారి, టి.ఉప్పలయ్య, ఎం.జయశ్రీ, ఎం.వెంకటేశ్వర్లు, అశోక్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కొత్త మహాదేవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ కందడి దశరథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ మాలతి అన్నారు. మండల కేంద్రంతో పాటు దత్తాయిపల్లి, మాదాపూరం, పాతశాలల్లో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాలను గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

చౌటుప్పల్ : విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో, పట్టణ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ గురువారావు, ప్రధానోపాధ్యాయుడు భార్గవి, శివకుమార్, ఏఏపీసీ చైర్మన్ పద్మ, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, లింగయ్య, రమాదేవి, శోభారాణి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వేసివి శిక్షణ శిబిరాలు ప్రారంభం

ఆలేరురూరల్ : ఆలేరు, కొలనుపాక, శారాజీపేట గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను గురువారం పప్రారంభించారు. శారాజీపేట హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హెడ్ మాస్టర్ తుప్పరి జ్యోతిరాజు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంతి నాగరాజు, కిష్టయ్య, పీఈటీ మధుసూదన్, ఉపాధ్యాయులు రామ్‌చందర్, కృపాకర్, కాంతారావు, దివాకర్, అనూజ, ఎలేంద్ర రాకేష్, శ్వేత పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం ఎంఈఓ మన్నె అగ్గి రాములు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు గొడుగు బాలరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అన్నెపర్తి సోమన్న, ఉపాధ్యాయులు రవి, సీఆర్‌పీ లింగయ్య, నర్సమ్మ, ట్యూటర్ మచ్చ కల్పన, శ్రీమాన్‌రాజు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గవ్వల రాములు, తుమ్మల వైష్ణవి, దేవనూరి గోవింద, శైలజ, వెంకట కృష్ణ, భాను ప్రసాద్, పీడీ వినోద్ కుమార్, కర్రె కృష్ణ, మల్లేష్, శేఖర్, మాధవులు, సిద్దు, గౌస్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం ఎంఈఓ భాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకూర వెంకటేశం, కొండూరు బాల్ రాజు, గంజి చండీ ప్రసాద్, గంధమల్ల స్వామిరాజు, నాగేందర్, లింగయ్య, వెంకట్ రెడ్డి, విమల, రాములు,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందని మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు. గురువారం మండలంలోని రఘునాథపురం, రాజాపేట, చల్లూరు ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఓ మనోజ్ కుమార్, ఏ వసంత, జయంత, ఉపాధ్యాయులు పలుగుల రాజు, కీసరి రమేష్, నరసింహాచారి, కృష్ణమూర్తి, నామదేవ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ రోజారాణి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌తో పాటు చీకటిమామిడి, జలాల్‌పూర్, మర్యాల, తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాలను గురువారం ప్రా రంభించారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామన్నపేట : విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు పెంచేందుకే ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసిందని ఎంఈఓ గవ్వ జ్యోతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేసవి క్రీడా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు చారి, మజీద్, కోచ్ చెన్నకేశ్వర్, తెల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చండీశ్వర భవనాన్ని స్వాధీనం చేసుకుంటాం


సమావేశంలో మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

ఆలేరురూరల్ : యాదగిరిగుట్ట పట్టణంలో దాతల సహకారంతో నిర్మించిన చండీశ్వర భవనాన్ని త్వరలో స్వాధీనం చేసుకుంటామని కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు, మాజీ సర్పంచ్ కర్రె వెంకటయ్య, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం అన్నారు. గురువారం ఆలేరులో బీరప్ప ఆలయం వద్ద కురుమ సంఘం ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చండీశ్వర భవనం కురుమ కులస్తులదేనన్నారు. యేగ్గె మల్లేశం తీరుపట్ల కురుమ కులస్తులు తీవ్రంగా మండిపడుతున్నారన్నారు. కురుమ సంఘం పేరుతో పదువులను అనుభవించి కులానికి చేసిందేమి లేదని విమర్శించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో కురుమ కులస్తులకు భవనం సత్రం లేకుండా చేసిన ఎగ్గె మల్లేశంపై రాష్ట్ర వ్యాప్తంగా కురుమ కులస్తులు తిరుగబడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, కవిడి మహేందర్, పర్వతాలు, ఎగ్గిడి శ్రీశైలం, పేరపు రాములు, కాదూరి అచ్చయ్య, బీర్ల మహేష్, తోటకూరి బీరయ్య, పత్తి వెంకటేష్, కొన్నె మల్లేశం, పిక్క శ్రీనివాస్, ఉప్పలయ్య, శ్రీనివాస్, పోచయ్య పాల్గొన్నారు.

వాహనదారులకు మజ్జిగ పంపిణీ


మజ్జిగ అందజేస్తున్న సిబ్బంది

వలిగొండ : మండలకేంద్రంలోని హిందుస్థాన్ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో బంక్‌కు వచ్చే వాహనదారులకు గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో యాజమాని గౌరిశెట్టి రంజిత్ కుమార్ , పెట్రోల్ బంక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

ఆలేరు : దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ కోరారు. ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ.ఇజాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, వివిధ సంఘాల నాయకులు దూడల రాజశేఖర్ గౌడ్, సిద్ధులు, ఆలేటి వెంకటేశ్, సీహెచ్.యాదగిరి, మల్లేష్, జమ్మయ్యా, రమేష్ పాల్గొన్నారు.

వాట్సాప్ గ్రూపు సేవలు అభినందనీయం


చెక్కు అందజేస్తున్న వాట్సాప్ గ్రూప్ సభ్యులు

మోత్కూరు : మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన రిక్షా కార్మికుడు వరదాటి వెంకన్న భార్య నీలమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు సమకూర్చిన రూ.19 వేలు, 25 కిలోల బియ్యాన్ని గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు ద్వారా ఇప్పటివరకు 200కుటుంబాలకు ఆర్థికసాయం అందజేయడం గొప్ప విషయమన్నారు. సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యుడు గనగాని నరసింహ, వాట్సాప్ గ్రూపు ప్రతినిధులు దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, గంధం శ్రీనివాసరావు, కోమటి మత్స్యగిరి, మత్రి అనిల్‌కుమార్, బుర్ర సంతు, బొల్లెపల్లి శ్రావణ్, గాదెనబోయిన నాగరాజు, కోమటి జనార్దన్, కడమంచి రమేష్, నిమ్మల శ్రీనివాస్ యాదవ్, కుటుంబ సభ్యులు రాజు, వినోద్ పలువురు నాయకులు పాల్గొన్నారు.